# మరోదృశ్యం మరోపాత్ర

వాడ్రేవు పతంజలి

ఇదొక కొత్త ప్రక్రియ–కథావస్తువును ముందుగానే చెప్పి ఆ పైన కథనం సాగించడం. నేటి కథానికలో కథకంటె కథనానికే ప్రాముఖ్యత. 'ఏమి చెప్పాడూ?' అనికాక 'ఎలా చెప్పాడూ' అనేది ముఖ్యం. శిల్పంలోని గడుసుతనంతోనే ఈ ప్రక్రియ పాఠకుణ్ణి ఆకట్టుకోవాలి.

—రచయిత

అనగా అనగా ఒక రాయుడు. సుబ్బారాయుడూ కాదు, వెంకట్రాయుడూ కాదు – వట్టి రాయుడు. అనగా అనగా అంటే ఎప్పుడో పూర్వకాలపు వాడూ కాదు. నిన్నా నేడూ నా కళ్ళ ముందు తిరుగుతున్నవాడు – రేపటి సంగతి చెప్పలేనుకాని, ఊరుకాని ఊరు చేరి నానా వుద్రాకులూ పడ్డాడు. నాలుగు పూట్ల పస్తుంటే ఒక పూట అరభోజనం చేసేవాడు. నౌకరీ ఇప్పించటానికి నలుగురూ నాలుగు విధాలా మాటసాయం చేశారు. 'అమూల్యమైన' ఆ సహాయాన్ని అతను ఎన్నడూ విలువకట్టి పూనుకోలేదు. అదే జరిగివుంటే రాయుడి జీవితంలో మరో మలుపు వచ్చివుండేది.

ఇదీ కథ, ఇక కథనం—

* * *

కుర్లా స్టేషన్‌లో సబర్బన్ రైల్లో కూచున్నాడు రాయుడు. ఒకసారి జేబు తడుముకున్నాడు – టిక్కెట్టు భద్రంగానే వుంది. చేతిలోని సంచీ రెండు చెవులూ వత్తిగించి లోపలికి చూశాడు. గుడ్డ సంచిలోంచి వెలుగుపడుతోంది తెల్ల కవరు మీద. చేత్తో తడిమాడు ఆతెల్ల కవర్ని. ఇస్త్రీ బట్టలు వేసుకున్న బస్తీబాబు పక్కవాడి చేయి తగిలితే తుళ్ళినట్టుగా కొద్దిగా పక్కకి తొలిగింది తెల్లకవరు.

సంచి జాగ్రత్తగా మడతపెట్టి వళ్లో పెట్టుకున్నాడు.

తనకి ముందొచ్చే రోజులెలా వుంటాయో ఆ తెల్లకవరుకి తెలుసు.

ముందొచ్చే రోజులు – గత ఆరేళ్ళ కంటె భిన్నంగా వుండే రోజులు–

మధ్య ఆజాద్ మైదానం పక్కనించి పోతూ, పదిపైసలిచ్చి చిలకచేత జోస్యం చెప్పించుకున్నాడు రాయుడు. ఆ జోస్యుడు పప్పులేవో నాలుగయిదు గింజలు పంజరంలోకి విసిరాడు. కులుకుతూ, గంతులేస్తూ, చకచకా ఏరకుతింది చిలక. అతను దాన్ని బయటికితీసి కవర్ల మీదికి వదిలాడు. ఆ చిలకకూడా సరిగ్గా ఇలాంటిదే ఓ తెల్లకవరు తీసింది. జోస్యుడు చిలక ముక్కునుంచి కవరు అందుకున్నాడు.

తన మనసులో ఎన్నెన్నో ఆలోచనలు తిరిగాయి.

తన ముందొచ్చే రోజులెలా వుంటాయో, దేవుడు ఓ కాగితంమీద రాసి కవరులో పెట్టాడు. తనముందొచ్చే రోజులు ఎలా వుంటాయో ?

ఎలక్ట్రీషియన్‌గా నౌకరీ ఇస్తానన్న ఆ శ్రీనివాసన్‌గారు అడుగుతారు ఇవాళ: "సరే, మరి ఎప్పుడు చేరతావ్ పన్లో?"

"తమరిష్టమండి..." అంటాడు తను.

అప్పటి కప్పుడు రికార్డులో తనపేరు రాసుకుంటారు. ముందొచ్చే రోజుల్లో – అంటే ఆ మర్నాటినుంచీనూ – తనేం చేయాలో తనకో కాయితం ఇస్తారు. కవరులా మిసమిసలాడే తెల్లకాయితంమీద టైపుకొట్టి, తన జీవితంకూడా ఆ కాయితంలా మెరిసిపోతుంది. ఆరేళ్ళుగా జీర్ణించుకున్న అనుభవం ఆ మెరుపులకి మిరుమిట్లు పడదు, పనిలో ఏ లోపమూ రానీడు. చక్కగా చేసుకుంటాడు తను.

శ్రీనివాసన్‌గార్ని మెప్పిస్తాడు.

"ఒకటో తారీకునుంచి నిన్ను నెల జీతంమీద వేస్తున్నాను... జాగ్రత్తగా పని చేసుకో, వెళ్ళు" అంటారు. కొన్నాళ్ళ తరవాత,

మనసంతా ఆనందంతో నిండిపోయి, మాటలురాక వంగి నమస్కారంచేసి ఇవతలి కొచ్చేస్తాడు తను.

నెలకోసారి జనరల్ పోస్టాఫీసు నుంచి చంద్రమ్మకి జాబు రాస్తాడు. చంద్రమ్మ అంటే రాయుడి భార్య. భర్త దేశాలు పట్టిపోగా, ఉన్న ఊళ్ళో కొబ్బరికాయలు కొట్టుకుతింటూ, పిల్లల్ని పెంచుతూ, యాతన పడుతూన్న ఇల్లాలు. "రంగూన్ వెళ్ళి నోళ్ళుకూడా గింతచేటు గాదు." అని పొరుగమ్మలు విధీవిరామం లేకుండా పొడుస్తూ, కథలల్లి చెబుతూ వుంటే, పిల్లల్ని వొళ్ళోకి తీసుకుని కళ్ళనీళ్ళు కుక్కుకుంటూ – రాయుడి ఉత్తరం కోసం నిత్యమూ వొళ్ళంతా కళ్ళు చేసుకు చూసే ధర్మపత్ని.

'మీరు బొంబాయి వచ్చేయడానికి తయారుగా వుండండి. ఇన్నాళ్లూ వేసు గలిగిందిలేక, ఉత్తరంరాసి అయినవాళ్ళకి బాధ కలిగించడం దేనికని రాయలేదు. ఇప్పుడు హాయిగా అందరూ ఒక చోట కలిసి ఉండొచ్చు. నెల తిరిగేసరికి రెండు వందల కరుకులు చేతిలోపడ్తాయి' తను ఉత్తరం రాస్తాడు. భార్య, బిడ్డలు వస్తారు. అంతా ఆనందంగా వుంటుంది. ఎంతో ఆనందంగా వుంటుంది.

జోస్యుడు ఒకసారి చిలకను ప్రేమగా నిమిరి పంజరంలోకి వదిలాడు. ఊచలు పట్టుకుని వేలాడుతూ, "పప్పులు తే" 'పప్పులు తే' అన్నట్టు కేర్ కేర్‌మంటూ జోస్యుడివైపు, ఆశగా చూసింది చిలక. జోస్యుడు పట్టించుకోలేదు.

కళ్ళజోడుకి కట్టిన తాళ్ళు చెవులకి చుట్టుకున్నాడు.

'సునో భాయ్...' అని కవరులోని కాయితం చదవడం మొదలెట్టాడు.

రాయుడు చెవులు చేటలంత అంతనయి, చిలక తీసిన తెల్లకవరులోని తన భవిష్యత్తు వినడానికి.

జోస్యుడు ఒక్కొక్క అక్షరం నొక్కినొక్కి చదివాడు. ఒక్కోవాక్యానికి టిప్పణి చెప్పాడు. తన భవిష్యత్తు చిలక తీసిన తెల్లకవరులో రాసి వుంది తన భవిష్యత్తు.

'వలచిన పిల్లను పెళ్ళిచేసుకోడానికి మరేమీ, జోకాలేదని' జోస్యంచెప్పిం చిలక తీసిన తెల్లకవరు.

అలాటి స్థితిలోకూడా రాయుడికి నవ్వొచ్చింది.



మెరీన్ లైన్స్ స్టేషన్‌నుంచి బజార్ గేటు వీధిలో శ్రీనివాసన్‌గారి ఆఫీసుకి ఎన్నిమూరల దూరం వుంటుందో కావాలంటే మునిసిపాలిటీవారికి రాయుడు చెప్పగలడు. ఆ లెక్కల్లో అంత ప్రావీణ్యం గడించిన తర్వాతనే శ్రీనివాసన్ గారు రాయుడుతో చెప్పారు: 'ఈమాటు ఎప్పుడేనా కనబడవోయ్' అని.

నెగెటివ్ ఇంప్రెషన్ ఫిలింలో బొమ్మలాగే కనబడి వుంటుంది రాయుడు ముఖం అప్పుడు.

అంతేగాని–

చివరి గడ్డిపోచతో వెన్నెముక విరిగిన ఒంటెలా అతను కూలిపోలేదు.

తిరోగమించే అలలు కాలికింది ఇసుకని తప్పుకుపోయినట్టు అతని కాళ్ళకింది నేల కుంగిపోలేదు.

అలాటి అనుభూతులు అంతకుముందే జరిగిపోయాయి.

ఈఆరేళ్ళలో ఇంచుమించు వారానికో సారి జరుగుతూనేవున్నాయి. అతని మనసులో ఈ ఆలోచనలు తిరగడం ఎప్పుడో మానేశాయి.

'థోడా సరకో భాయ్... ...' పక్కనున్నవాడు మోచేతితో నెట్టాడు.

పెట్టె కిటకిట లాడుతోంది. ముగ్గురు కూర్చొనడానికున్న బెంచిమీద నలుగురూ, అయిదుగురూ కూర్చొన్నారు.

వేంకాలింకా 'చాలూ' చేయలేదు. ఉక్క పోతోంది. రకరకాల మనుషులు రక రకాలు కబుర్లు చెప్పుకుంటున్నారు.

ఎదర బెంచిమీద క్రాపింగు ఒత్తి దువ్వుకుని, కత్తిమీసాలూ ఎత్తుపళ్లూ ఉన్న ఒకాయన మాటిమాటికీ "టై" సవరించుకుంటున్నాడు. ఎరువు తెచ్చుకున్న దర్పంతో ముఖం వెలవెలా పోతోంది.

నిత్యం సాధకంచేస్తే ఛాతీ ఎగుస్తుందనీ, జబ్బ బలుస్తుందనీ ఎవరో వయసు ఉడిగిన పహిల్వాను రబ్బరు తాడులాంటిది సాగదీస్తూ అమ్మజూపుతున్నాడు.

గుమ్మందగ్గర గుడ్డివాడెవడో మెడకి 'హార్మణీ' పెట్టె తగిలించుకుని లోపలికి పోనియ్యమని జనాన్ని ప్రాధేయపడుతున్నాడు.

రాయుడు కొద్దిగా జరిగి మరొకరు కూర్చోటానికి చోటిచ్చాడు. పక్కనున్న గుజరాతీ సేటు బీడీ వెలిగించి, చప్పి బుగ్గల్తో గట్టిగా దమ్ములాగుతూ జేబులోంచి చిన్నపుస్తకం ఒకటితీసి తనలో తను చదువుకుంటూ, కళ్ళుమూసుకుంటూ మననం చేస్తున్నాడు.

'కేలా... కేలా... ఎయ్... !'

రాయుడు పదిపైసలిచ్చి కిసకాయల్లాంటి రెండు పళ్ళు తీసుకున్నాడు. ఏపిల్ పళ్లకయితే అంతరం తెలుసుగాని, పాపం అరటిపళ్లకి అంతరాలు తెలీవు అనుకున్నాడు.

పండు తింటూ బయటికి చూశాడు.

ఇంకా కుర్లా స్టేషనే ! !

విసుక్కున్నాడు. రైలు కదలదు-తన జీవితంలాగ.

కూర్చున్న బల్లమీదే దరువువేస్తూ ముగ్గురు నలుగురు గోవనీస్ కుర్రాళ్ళు గట్టిగా పాడుతున్నారు: "చక్కే వే చక్కా ... చక్కే పే గాడీ ... గాడీ పే నికలీ అప్నీ సవారీ..."

ఆ పాటలో వాళ్లెవరో చక్కగా గా(డీ)మీద వెడుతున్నారట. తనెక్కిన రైలు కదలదు -

ఇంతలో—

పెట్టెలో జనమంతా కిందికి దూ(కు)తున్నారు కంగారుగా. దూరంగా ప(రు)డుతున్నారు - కప్ప చొరబడితే సభలో రేగే కల్లోలంలా.

"ఏవిటి? ఏవిటి?" అని అరిచారు లోపలివాళ్ళు.

"యే గాడీ కేన్సెల్ హోగయ్ - హన్‌రీ గాడీ సే జానా పడేగా...!" అని కిటికీ దగ్గ(ర)నుంచి అరిచాడు ఓ బుద్ధిమంతుడు. అందరూలేచారు. రాయుడూ లేచాడు.

రాయుడికే కనక వజ్రాలతో పరిచయం వుండివుంటే "నీ వెక్కదలిచిన రైలు ఓ జీవితకాలం లేటు" అని అనుకొని వుండేవాడే.

తనకు ముందొచ్చేరోజు లెలా వుంటాయో తెలిసిన తెల్లకవరున్న సంచిని ప్రాణంలా గుప్పిటపట్టుకుని పరుగెత్తాడు రాయుడు - మూడో నెంబరు ప్లాట్‌ఫారంవైపుకి.

♦ ♦ ♦

భగవాన్లుగారి నవారుమంచం బిగిస్తున్నాడు రాయుడు. పాతగిలిపోయిన బద్దీలు పుటుకు పుటుకు మంటున్నాయి— చినికిపోయిన జీవిత తంతుల్లా.

భగవాన్లుగారికి రాయుడేమీ కాకపోయినా, రాయుడికిమాత్రం భగవాన్లుగారు సాక్షాత్తూ భగవానుడే. భగవాన్లుగారి తాతలనాటి ఎకరమో, అరో రాయుడి తండ్రి కవులుకి చేసేవాడు వాళ్ళ పల్లెటూళ్ళో. భగవాన్లుగారు చిన్నప్పుడు రాయుడు వీపెక్కి దేవుడి ఊరేగింపుతోబాటు ఊళ్ళోని సాదెతీసి వీధులూ తిరిగేవాడు.

ఆ భగవాన్లుగారు ఇప్పుడు ఇంతవాడై, అంత నగరాన్ని సొంతం చేసుకున్నాడని, ఓ పిసరు తనవైపు విదుస్తాడని ఆశపడి రాయుడు బొంబాయి వచ్చినప్పటినుంచీ ఆయన్ను పట్టుకు దేవుళ్ళాడుతున్నాడు.

తన మోచేతికింది నీళ్ళు తాగిన వాళ్ళనీ, తన్ని నిచ్చెనలా వాడుకుని పైకి పాక్కుపోయినవాళ్ళనీ, పెద్ద పదవులు దివ్వెటీల్లా వెలిగిస్తూన్న చిన్ననాటి స్నేహితులనీ ఇంకా, ఇంకా ఎవళ్ళెవళ్ళనో గాలంవేసి జ్ఞాపకం చేసుకున్నారు భగవాన్లుగారు. అందరికీ తలా చీటీ రాసిచ్చి పంపారు.

ఆ భగవాన్లుగారి అప్పులంతా ఇవ్వాళా, రేపూ అని గోడమీద రాయించి, రాయుడు చెప్పులు అరగదీశారు; రాయుడు గుండె కరగదీశారు.

రెండు రోజులకోమారు కనబడుతూండడం, భగవాన్లు గారికి ఓ నమస్కారంచేసి ఓ మూల చతికిల పడుతూండడం రాయుడికి ఆరేళ్లుగా అలవాటయిపోయింది.

"ఆ బట్టలమిల్లులో స్టోర్ అసిస్టెంట్ పని ఖాళీ వుందంటండి - మన మునసబు రాజుగారి మేనకోడలు పెనివిటి ఆ మిల్లులో లేబరాఫీసరటండి..." అని ఆగుతాడు.

అతనికి తెలుసు భగవాన్లుగారు ఆ మాటమీద ఏవంటారో.

"ఓహో, అవునవును. రామారావూ! అంధేరీలో హౌసింగ్‌బోర్డు కాలనీలో వుంటున్నాడు... ఆ మధ్య... ఇంటికేదో.. గొడవొచ్చిందనీ..."

ఇంతలో సావిత్రమ్మగారు రాయుణ్ణి లోపలికి పిలుస్తుంది. ఏ చల్లపుణుకులో, అటుకుల పులిహోరో (ఈ రెండు వంటకాలే అవిడకి మహా ఇష్టం మరి!) పెడుతుంది.

రాయుడవి తింటూంటే అంటుంది. "చూడు రాయుడూ, బియ్యప్పిండి పూర్తిగా నిండుకుంది. వెధవది, మేం పంపితే, బియ్యప్పిండి అడం అంటారు. మరి, నీకెక్కడ ఆడతారోగాని—"

ఆ మాటమీద రాయుడు అనాలి. ఇప్పుడే వెళ్ళి పిండి ఆడించి తెస్తానని.

"నీకి ఏలినాటిశని ఎన్నాళ్ళుంటుందోగాని, మాకూ మాకూ చాకిరీచేయడం కోసమే నువ్వు ఈ ఊరొచ్చినట్టుంది" అంటుంది సావిత్రమ్మగారు.

"మనం వేం చెయ్యగల్గువండి... ఆ దేవుడిదయ మరి... ఆ నూన్నారాయణగారు కంట్రాక్టర్తో చెప్పారంటండి,

సోంవారం వొస్తే పనిచేస్తాన్నార్టండి. నిక్కచ్చిగానే చెప్పారండాయన...'

సూన్నారాయణలూ, బాపిరాజుల, రామనాథాయలూ అతని జీవితం కొచ్చి వారమేసి రోజులు గడి పోతున్నారు.

'వైరింగ్ పనీయడానికి సర్టిఫికె వుండాలయ్యా మరి' అని ఒకరం, 'షార్టుహాండ్ వచ్చివుంటే నిమిషం పనివ్వొద్దునూ' అని మరొకరనేవారు.

'అంతలేసి ఉద్యోగాలు నాకె వొస్తయిలెండి... ఏదో రోజు గడిచే పనేదేనా ఇప్పించండి' అంటాడు త.

'అది తేలికేననుకో. మరి నీ వం సొకటి అడ్డొస్తుందికద!'

అంతటితో – నాటకంలో ఆ దృశ్యం ముగుస్తుంది.

మళ్ళీ తెర లేచేసరికి మరో కొత్త ముఖం. రాయుడికి మరో కొత్తఆశ. ఆ ఆశతోనే కాళ్లకి బలపాలు...

నవారుబద్దీలు పదేపదిగా తెగిపో తోంటే, సూదీ దారం తీసుకుని కుట్టడం ఆరంభించాడు రాయుడు.

సూది బొటనవేలి గోరుకింద గుచ్చు కుంది.


"అమ్మా... ...!" అనుకున్నాడు రాయుడు. అమ్మ ఎక్కడ? అమ్మ యేనాడో చచ్చిపోయింది. ఉన్న పెళ్లాం, పిల్లల్ని తలుచుకోడుగాని, లేని అమ్మను గురించా చింత?

చింత తనకెన్నడూ లేదు.

నిర్లిప్తత రాయుడిని ముసురుకుంది. మొదట్లో ఉక్కిరిబిక్కిరి చేసింది. ఇప్పుడు చర్మం మోటుదేలింది. మాడే కడుపుకీ మాసిన గడ్డానికీ అలవాటు పడ్డట్టే, దీనికీ అలవాటు పడిపోయాడు.

కాని ఒక్కవిషయంలో మాత్రం సమాధానపడలేక పోయాడు. తనవాళ్లు తన్ని సాధువుల్లో కలిసిపోయాడన్నా రట. ఆర్నెల్లు దాటితేనే అంటారుకదా, ఆరేళ్లు గడిస్తే అనరూ – అంటే, తను సాధువుల్లో కలిసిపోయి పెళ్లాం బిడ్డల్ని చూడకపోవడం కాదు. కష్టాలు కారు మబ్బుల్లా కమ్ముకుని, కాలూచేయీ ఆడ నీయని స్థితిలో పొరుగింటి దయారాం చెప్పాడు— 'భగవన్నామం జపించుకో వయ్యా!' అని. అదిగో అది పట్టుకు న్నాడు! ఎప్పుడో సన్యసించి కూచొన్న పురుషోత్తంగారుకూడా అరుగుమీద అంతంతసేపు ముక్కు మూసుకు కూర్చోడం తనెరగడు. తను ఓ గంట కళ్ళుమూసుకు కూచుంటే, యేవిటో భారం తీరిపోయినట్టు, మనసు తేలికపడి నట్టు, మరో నలుగురి ఇళ్లచుట్టూ తిరగ డానికి ఓపిక, సత్తువ వస్తాయి తనకి!

గిట్టని వూరివాళ్ళు యేదోచెబితే తన పెళ్లాం నిష్టురంగా ఉత్తరాలు రాయ డమే తనకి కష్టం కలిగించింది. పడు తూన్న కష్టాలలో అది ఎంతలే అని సరి పుచ్చుకోనడం సాధ్యంకా లేదు రాయుడికింకా.




"నవారు నలిగిపోయిందండి. మన గుంటూరువారు తెచ్చింది కాబోలండి. మన వూరు నవారయితే, పదేళ్ళు మరి చూసుకోక్కర్లేదండి...'

రాయుడు అంతటితో అగడు.

'ఇక్కడ రస్సీవాలా కంపెనీలో మాంఛి సన్నటి...'

అవతల బాల్కనీలో వాలుకుర్చీలో కూచొని, పేపరు చదువుకుంటూన్న భగ వాన్లుగారి మాటలన్నీ వింటూనే వున్నారు.

పేపరు పక్కనపెట్టి అన్నారు: 'కళ్యాణ్ వెళ్ళావా నిన్న?'

రాయుడు మంచం బిగించడం పూర్తయింది. లేచి భగవాన్లుగారి కుర్చీ దగ్గర గోడకి చేరువగా నిలబడి జవాబు చెప్పాడు.

ఆ పరంథామంగారెవరో ఇంటిదగ్గర కలిస్తే, రేపు ఫ్యాక్టరీకి రా, పర్సనల్ డిపార్టుమెంటువాళ్ళతో చెప్పి అప్లికేషన్ ఫారం ఇప్పిస్తానూ, అక్కడే పూర్తిచేసి, ఇచ్చు తీసుకుందువుగానీ అన్నారట. రాయుడు ఫ్యాక్టరీకివెడితే లోపలికి

పోనీయలేదట. వాచ్‌మన్ కడు
కాళ్లూ పట్టుకుని ఎలాగో ప్రవేశి
కనుక్కొంటే, ఆ పరంధామంగారెవర -
ఇప్పుడు తీరికలేదూ, సోంవారం కన
మని ప్యూన్‌చేతే చెప్పించారు.

రాయుడు ఈ మాటలు చె
టప్పుడు అతనిగొంతులో యేవిధమై
ఆవేశమూలేదు. పున్నమినాడు వెన్నె
కాయడం ఎంత సహజమో, తనః
ఇలా జరగడం మహా సహజం అని అ
నమ్మకం.

రాత్రి ఆ పరంధామంగారెవ
వారింటికి వెడితే ఆయన రాయుడికి
ఒక్క నిమిషం "ఆడియన్స్" ఇ
"టిక్కెట్లకి బోల్డు తగలేసి అంత
దూరాలు రావడం ఎందుకూ?"
నిలదీశాట్ట.

ఆ పరంధామంగారెవరో వారిమా
వారికి గుర్తుచేయాలని రాయుడు
తోచనేలేదు.

"ఇదిగో నే చెబుతున్నా విన
బొంబాయిలో నౌకరీలు రోడ్డుమీ
పడివున్నయ్, మనం ఏరుకోడమే త
వాయి అనే అభిప్రాయం పోవాలి. ఐ
ఏముందయ్యా ఇక్కడ? సుఖంగా ఇం
పట్టున వుంటూ, వ్యవసాయం చేసుకో
రాదూ పోయి?" అని హితబోధ
చేశారట.

ఇహ నెలాఖరుదాకా చూసి, పని
దొరక్కపోతే దేశం వెళ్ళిపోదామనే
వుందన్నాడు రాయుడు - భగ
వాన్లుగారి అభిప్రాయం అడుగు
తూన్నట్లుగా.



భక్తులుపడే కష్టాలు విన
లేక భగవానుడు చెవులు మూసు
కుంటాడా? చూడలేక కళ్ళు
మూసుకుంటాడా?

ఏమోగాని, రాయుడు కష్టాలు విన
లేక కాబోలు భగవాన్లుగారు తుండుగుడ్డ
మెలిపెట్టి చెవిలో తిప్పుపెట్టుకుంటు
న్నారు - ఎటో చూస్తూ.

సావిత్రమ్మగారు హాలులోకి వచ్చింది
యేవో పనిమీదనే.

రాయుణ్ణి చూసి అందిగదా: "ఆ
స్టేట్ బాంక్ నర్సిమ్మూర్తిగారి ఆఫీసులో
బంట్రోతుపని ఖాళీవుందిటా, పిన్నిగారు
చెప్పింది! వెళ్లి ఆయన్నోసారి చూ
రాదూ?"

"చిత్తం!" అన్నట్టుగా చూ
రాయుడు సావిత్రమ్మగారివైపు. ఆ స్టేట్
బాంక్ నర్సిమ్మూర్తిగారెవరో వా
ఎడ్రసు తీసుకోవాలి, భగవాన్లుగారిద
ర్నుంచి ఓ చీటీ తీసుకోవాలీ అనుకు
న్నాడు రాయుడు.

సావిత్రమ్మగారు మళ్ళీ లోపలికి వెళ్లి
వచ్చింది. ఈ సారి ఓ సంచీ తీసుకుని.

"అలా బజారుకెళ్ళి ఓ కూర తెచ్చి
పెడుదూ, వంటకి వేళయిందీ."

రాయుడు సంచీ, డబ్బా
అందుకున్నాడు.

"ఆ చేత్తో, ఇదిగో ఇలాటి
బల్బొటిపట్రా, రేడియోలైటు
వెలగడంలేదు, మారుద్దువు
గాని."

రాయుడు తలుపు దగ్గరగా
పెట్టి మెట్లుదిగాడు.

సావిత్రమగారు రాయుడు వెళ్లినవైపే
చూస్తోంది. నెలాఖరుదాకా చూసి దేశం
వెళ్లిపోతాట్ట! రాయుడు లేనిదే సావి
త్రమగారికి ఎలాగ?

ఆ నర్సిమ్మూర్తిగారెవరో వారి ఆఫీ
సులో బంట్రోతుపని ఖాళీవుందిట! ఖాళీ
వుందిట!!

మళ్ళీ తెరలేస్తుంది.

నాటకంలో మరోదృశ్యం... మరో
కొత్తపాత్ర...

రాయుడుబతుకు నాలుగుగట్లమధ్యా
ఇరుక్కున్న నిలవనీరులా...

ఎప్పుడూ కదలని మెదలని ఎద్దులా...

●●●

---

● మంత్రిగారు విదేశపర్యటనకు యలుదేరేరోజున వీడ్కోలుసభ జరిగింది. ఒకళ్ళతరవాత ఒకళ్ళు ఆయనఅభిమానులు ఇరవైమంది మంత్రిగారి గుణగణాల్ని పొగుడతూ మాట్లాడుతున్నారు. విమానం బయలుదేరడానికి ఇంకో అరగంట టైమువుంది.

"ఇప్పుడు మంత్రిగారు సమాధానంగా ఒకముక్క చెబుతారు," అని సభాధ్యక్షుడు ప్రకటించాడు.

రెండుగంటలనించి ముళ్ళమీద కూర్చునట్టు కూర్చున్న మంత్రిగారు లేచి 'గుడ్ బై' అని కారుదగ్గిరికి పరిగెత్తారు.

---

దీపావళి ఒక ప్రత్యేక సంచిక

జ్యోతి ఒక అందమైన పండగ

ఒకొక్కకథ ఒకొక్కదీపం

మొత్తంసంచిక ఒక ఇంద్రచాపం